

రైతునగర్‌లో మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు, గ్రామస్తులు



బీర్కూర్‌లో పోచారం వస్తున్న నేపథ్యంలో కిక్కిరిసిన ప్రజలు



బీర్కూర్‌లో పోచారం శ్రీనివాసరెడ్డికి గజమాలతో సన్మానం

# కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోకండి

- రాజకీయాలు హుందాగా ఉండాలె
- ఎన్నికల ప్రచారంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, నవంబర్ 23 : ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని బాన్సువాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బీర్కూర్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు మొదటి నుంచి ప్రజలకు మంచి చేయడమే తెలుసని.. తనపై నిందలు మోపినా ఏ ఒక్కరినీ పల్లెత్తు మాటలు అనలేదని అన్నారు. కానీ ఇటీవల ఎల్లారెడ్డి నుంచి బాన్సువాడకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి తన వయస్సును కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడ న్నారు. రాజకీయాల్లో హుందాగా ఉండాలని, ప్రజలకు చేసే పనులను చెప్పాలని హితవు పలికారు. పోటీ చేయడం తప్పుకాదని కానీ.. బాన్సువాడ ప్రజలకు ఏం చేస్తావో చెప్పాలన్నారు. ఎల్లారెడ్డిలో ఆయన దౌర్జన్యాలు చేయడంతోనే అక్కడి ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కర్ణాటకలో అయిదు హామీలు ఇచ్చిందని.. అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయలేక చేతులు ఎత్తేసిందన్నారు. తెలంగాణలో ఆరు హామీలు ఇచ్చారని, పొరపాటున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎవరు ముఖ్యమంత్రి అవుతారు, హామీలను ఎవరు అమలు చేస్తారని ప్రశ్నించారు. నెలకో ముఖ్యమంత్రి చొప్పున సీటు కోసం కొట్టుకోవడానికే సరిపోతుందన్నారు.

రవీందర్ రెడ్డి పుట్టింది ఎల్లారెడ్డిలో, ఉండేది హైదరాబాద్‌లో , రేపు సమస్యలు ఏమైన వస్తే ప్రజలు ఎక్కడికి వెళ్లి అడగాలని ప్రశ్నించారు. నేను ఇక్కడే పుట్టానని, ఇక్కడే పెరుగానని, ఇక్కడే ఉంటున్నానని తెలిపారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కండ్ల ముందే ఉందని ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. స్పీకర్ వెంట ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీలు స్పీకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. స్పీకర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీర్కూర్ మండల కేంద్రంలో అన్ని కులసంఘాలు స్పీకర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపాయి. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీశ్, ఎంపీపీ రఘు , జడ్పీటీసీ స్వరూపాశ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, ప్రదీప్ పంతులు, నబీ, వైస్ ఎంపీపీ కాశీరాం, సర్పంచులు నాగేశ్వర్ రావు, విఠల్, కృష్ణారెడ్డి, స్వప్న, గంగారం, ఎంపీటీసీ గంగారాం, చైతన్య, సిద్దార్థ, మియాపురం శశికాంత్, హైమద్, దుంపలపల్లి రాజు, ఎంపీటీసీ సందీప్ పటేల్, లాడేగాం వీరేశం, అంజాగౌడ్, ద్రోణవల్లి అశోక్, రాంబాబు, రాజేశ్, బాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలి



బస్వాపూర్‌లో ఓట్లను అభ్యర్థిస్తున్న పోచారం సురేందర్‌రెడ్డి



చందూర్‌లో ప్రచారం చేస్తున్న పోచారం కూతురు అరుణారెడ్డి

కోటగిరి/రుద్రూర్/మోస్రా (చందూర్), నవంబర్ 23 : గతంలో కాంగ్రెస్ సర్కారు ఉన్నప్పుడు పాలన ఎట్లుండే.. ఇప్పుడు కేసీఆర్ సర్కార్ పాలన ఎట్లున్న దని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేంద ర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోట గిరి మండలం బస్వాపూర్, అడ్కాస్‌పల్లి, దేవునిగుట్ట తండాలో ఇంటింటా ప్రచారం చేశారు. ఎన్నికల్లో ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. పోచారం సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం అభ్యర్థి ఎవరో తెలియని కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారం టీల పేరుతో ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని, వారి మాటలను నమ్మొద్దని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాసరెడ్డికి భారీ మెజార్టీతో గెలిపిం చాలన్నారు. ఆయన వెంట స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మా ఊరంతా పోచారం సారూకే ఓటు వేస్తాం..**

మా ఊరంతా పోచారం శ్రీనివాసరెడ్డికే ఓటేస్తామని సోంపూర్ గ్రామస్తులు స్పష్టం చేశారు. గురువారం పొతంగల్ మండలం సోంపూర్ గ్రామంలో ఎంపీటీసీ విఠల్, సర్పంచ్ భాగ్యలక్ష్మీనాగరాజ్‌గౌడ్, చాకూరే గంగాధర్, సంజీవ్‌పటేల్‌తోపాటు పలువురు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో ఎంపీపీ అక్కపల్లి సుజాతానాగేందర్, జడ్పీటీసీ నారోజి గంగారాం గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో అక్బర్‌నగర్ సర్పంచ్ గంగామణి ప్రసాద్, బీఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు శానం భాగ్య, అంబం సర్పంచ్ కోర్వ భాగ్య, రాణంపల్లి సర్పంచ్ దయాల రోజా, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, ప్రసాద్, రమాగౌడ్, థామస్, సీనియర్ నాయకులు పత్తి నవీన్, నాగభూషనం, శ్రావన్, పత్తి సాయిలు, వార్డు సభ్యుడు రమేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

చందూర్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కూతురు అరుణారెడ్డి నాయకులతో కలిసి పోచారానికి మద్దతుగా ప్రచారం చేశారు. గ్రామంలో గడప గడపకూ వెళ్లి నాన్నను ఆశీర్వదించాలని కోరారు. భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ మూడ్ కవిత,



అక్బర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

ఎంపీపీ లావణ్యారాంరెడ్డి, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మోస్రాలో పోచారానికి మద్దతుగా జడ్పీటీసీ గుత్ప విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ ఉమాశ్రీరాములు ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, ఫెరోజ్, వంగ సాయాగౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'ముండ్ల చెట్టులాంటివాడు ఏనుగు రవీందర్‌రెడ్డి'

**చిట్యాల సాయన్న, ఎర్రాపహాడ్**



ప్రచారంలో మాట్లాడుతున్న ఎర్రాపహాడ్‌కు చెందిన చిట్యాల సాయన్న

బాన్సువాడ, నవంబర్ 23 : బాన్సువాడ నియోజకవర్గ ప్రజలార దయచేసి ఒక గజదొంగ ఎల్లారెడ్డి నుంచి బాన్సువాడకు వచ్చిండు.. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తుండు.. ఆయనను నమ్మితే తమ ఎల్లారెడ్డి ప్రజలకు పట్టిన గతే బాన్సువాడ ప్రజలకు పడుతుంది.. మీ ప్రాంతానికి వచ్చిన ముండ్ల చెట్టును కొట్టివేయండని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎనుగు రవీందర్‌రెడ్డి స్వగ్రామం ఎర్రాపహాడ్ దళిత భూ బాధితులు చిట్యాల సాయన్న అన్నారు. గురువారం ఆయన బాన్సువాడ నియోజకవర్గంలో కొనసాగుతున్న బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనది ఎర్రాపహాడ్, మేమంత ఎనుగు రవీందర్‌రెడ్డి చేసిన దౌర్జన్యాలకు బలయ్యామని అన్నారు. మీరు చైతన్యవంతులు తస్మాత్ జాగ్రత్త. ఏనుగు రవీందర్‌రెడ్డి దళితులు, ప్రభుత్వ భూములు కబ్జా చేశాడని చెప్పారు. 2012 నుంచి ఇప్పటి వరకు ఎన్నో పోరాటాలు చేశామని, తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేశామని అన్నారు. మా తల్లి 80 సంవత్సరాలు వృద్ధురాలు అని కూడా చూడకుండా కేసు పెట్టించాడు. కిరాయి దొంగ రవీందర్‌రెడ్డిని ఎల్లారెడ్డి లో పోటీ చేస్తే ప్రజలు ఎందుకు ఓడించారో బాన్సువాడ ప్రజలు ఆలోచన చేయండి. బాన్సువాడకు వచ్చేది మీ మీద ప్రేమతో కాదని.. కేవలం మీ భూములపై కన్నేసి వస్తుండని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేయండి.. పోచారంలాటి నాయకుడితో నడువండి. నేను చెప్పేది అబద్ధమైతే మీకు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో తెలిసిన వారిని అడిగి తెలుసుకోండి అని అన్నారు. ఆయన వెంట గాదారె బాలయ్య, చిట్యాల దుర్గవ్వ, తదితరులు ఉన్నారు.